# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 01-02-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటిలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- ❖ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 50 లక్షల 65 వేల 345 కోట్ల రూపాయలతో వార్షిక బడ్జెట్ ను ఈరోజు ప్రవేశపెట్టారు.
- ❖ వికసిత్ భారత్ మిషన్ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కేంద్ర బడ్జెట్ దోహదపడుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.
- ❖ దేశంలోని 120 కొత్త గమ్యస్థానాలకు అనుసంధానం చేసేందుకు ఉడాన్ పథకం కొనసాగనుందని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించారు.

=======================

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఈరోజు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి ఈరోజు తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ.... ప్రపంచంలోని ఇతర ఆర్థిక వ్యవస్థలన్నింటిలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రతిపాదిత బడ్జెట్ 10 విస్తృత రంగాలపై దృష్టి సారించాయని, ప్రతి ఒక్కరినీ సమ్మిళిత వృద్ధి బాటలో తీసుకెళ్లడమే ఈ బడ్జెట్ లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు. వికసిత్ భారత్ ఆకాంక్షలతో నడిచే వృద్ధిని వేగవంతం చేయడానికి ఈ బడ్జెట్ అంకితం చేయబడింది అని కేంద్రమంత్రి వివరిస్తూ..

(వాయిస్ 58 సెకన్లు)

=======================

దేశంలోని 120 కొత్త గమ్యస్థానాలకు అనుసంధానం చేసేందుకు ఉడాన్ పథకం కొనసాగనుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బొమ్మల తయారీకి భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు పథకాల అమలుతో పాటు, మేక్ ఇన్ ఇండియా కింద దేశంలో నైపుణ్యం కోసం 5 జాతీయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. 100 శాతం సంతృప్తతను సాధించేందుకు, జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగిస్తున్నామని వెల్లడించారు. వైద్య కళాశాలలో అదనంగా 10 వేల సీట్లు పెంచుతామని, ప్రైవేట్ రంగం భాగస్వామ్యంతో మెడికల్ టూరిజం అండ్ హీల్ ఇన్ ఇండియా విధానాన్ని ప్రోత్సహిస్తామని ఆమె చెప్పారు. సాంకేతిక పరిశోధనల కోసం 10 వేల ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్‌లను అందించనున్నామని ఆర్థిక మంత్రి వివరిస్తూ..

(వాయిస్ 22 సెకన్లు)

=======================

భారత్ అభివృద్ధి ప్రయాణంలో కేంద్ర బడ్జెట్ ఒక మైలు రాయి అని, సుమారు 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు ఇది నెరవేర్చుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రధానమంత్రి ప్రశంశించారు. ఈ బడ్జెట్ ప్రతీ భారతీయుడి కలను నెరవేరుస్తుందన్నారు. దీంతో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వివిధ రంగాల్లో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయన్నారు. “వికసిత్ భారత్ మిషన్” లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఇది దోహదపడుతుందని ప్రధానమంత్రి పేర్కొంటూ......

(వాయిస్ 44 సెకన్లు)

విరామం

=======================

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 50 లక్షల 65 వేల 345 కోట్ల రూపాయలతో వార్షిక బడ్జెట్ ను ఈరోజు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో రక్షణ శాఖకు 4.91 లక్షల కోట్లు కేటాయించారు. అలాగే గ్రామీణ శాఖకు 2.66 లక్షల కోట్లు కేటాయించారు. హోం శాఖకు 2 లక్షల 33 వేల 211 కోట్ల రూపాయలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు లక్షా 71 వేల 437 కోట్లు, విద్యకు లక్షా 28 వేల 650, ఆరోగ్యం 98 వేల 311, పట్టణాభివృద్ధి 96 వేల 777, ఐటి టెలికాం రంగానికి 95 వేల 298, ఇంధన రంగం 81 వేల 174, వాణిజ్యం, పరిశ్రమలకు 65 వేల 553, సామాజిక సంక్షేమానికి 60 వేల 52 కోట్లు, శాస్త్ర సాంకేతిక రంగానికి 55 వేల 679 కోట్ల రూపాయలతో పాటు పలు రంగాలకు నిధులు కేటాయించారు.

=======================

పార్లమెంట్‌లో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి ప్రజలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని దీనిలో భాగంగా వ్యక్తిగత ఆదాయపు పన్నులో సంస్కరణలను ప్రతిపాదించిందని తెలిపారు. నిల్ ట్యాక్స్ స్లాబ్‌ను 12 లక్షల రూపాయల ఆదాయానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. 12 లక్షల రూపాయల లోపు ఆదాయం కలిగిన వారు పన్ను కట్టాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానంలో కొత్త ఆదాయపు పన్ను స్లాబ్‌లను ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి 4 లక్షల రూపాయల వరకు ఆదాయానికి ఎలాంటి పన్ను ఉండదని అన్నారు. 4 నుండి 8 లక్షల రూపాయల వరకు సంపాదిస్తున్న వ్యక్తులకు 5 శాతం పన్ను చెల్లించాలని, 8 నుంచి 12 లక్షల రూపాయల స్లాబ్‌పై 10 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 12 నుంచి 16 లక్షల ఆదాయంపై 15 శాతం, 16 నుంచి 20 లక్షల ఆదాయం మీద 20 శాతం, 24 లక్షల కంటే ఎక్కువ ఆదాయం కలిగిన వారికి 30 శాతం పన్ను చెల్లింపు ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరిస్తూ....

(వాయిస్ 34 సెకన్లు)

========================

కేంద్ర బడ్జెట్ లో 12 లక్షల రూపాయల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వడం చరిత్రాత్మకమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు  అన్నారు. ఈరోజు ఢిల్లీలో బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ఆదాయపన్ను మినహాయింపు మధ్యతరగతి వారికి మరింత ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. “జల్ జీవన్ మిషన్” పథకం పనులను 2028 వరకు పొడిగించడంతో.. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగు నీరు అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఈలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించడం వల్ల రాష్ట్రానికి ప్రయోజనాలు దక్కనున్నాయని తెలిపారు. అలాగే ఉడాన్ పథకాన్ని మరో 10 సంవత్సరాలు పొడిగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ…

(వాయిస్ 42 సెకన్లు)

ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు

========================
========================